## వట్టిపోతున్న బోర్లు, బావులు

• పంటలను కాపాడుకునేందుకు అన్నదాతల భగీరథ యత్నం



ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేటలో వ్యవసాయ బావిలో ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీయిస్తున్న రైతు

మండుతున్న ఎండలకు జిల్లాలో బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. చేతికందే సమయంలో నీటితడి అందక ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. అప్పో, సప్పో చేసి ఉన్న బోర్లను ప్రెస్సింగ్ చేయిస్తున్నారు. మరికొందరు రైతులు కొత్త బోర్లు వేయిస్తున్నారు. బావులపై ఆధారపడిన రైతులు కొందరు ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీయించడంతో పాటు మరింత లోతుగా తవ్విస్తున్నారు. ప్రధానంగా ఆయకట్టేతర ప్రాంతాల్లో బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. -మెట్‌పల్లి, ఏప్రిల్ 13

## కాంగ్రెస్ సర్కార్‌కు బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

• జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, ఏప్రిల్ 13: తెలంగాణలో మున్నూరు కాపులను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఆదివారం నిర్వహించిన మున్నూరు కాపుల దశ, దిశ ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో మున్నూరు కాపులను తక్కువగా చూపించి అన్యాయం చేసిందన్నారు. బీసీల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సింహ గర్జన పేరిట మే నెలలో పరేడ్ గ్రౌండ్‌లో పది లక్షల మందితో పెద్ద సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### కారు, ట్రాక్టర్ ఢీ: ఒకరు మృతి

రామగిరి, ఏప్రిల్ 13: కల్వచర్ల శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వేముల వాడ నుంచి కాటారం మండలం సూరారం వైపునకు కారు (టీఎస్19హెచ్–7488) కల్వచర్ల సమీపంలోని సవేరా ప్లాట్స్ దగ్గర పెద్దపల్లి వైపు వెళ్తున్న ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముల్కల ఆశాలు, ముల్కల శ్యామల, ముల్కల సువర్ణ, బొమ్మన రామకృష్ణ, సుజాతలు తీవ్రంగా గాయపడటంతో 108 వాహనంలో పెద్దపల్లి ఆస్పత్రికి తరలించారు. వీరిలో ముల్కల ఆశాలు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. సంఘటనపై మృతుడి కూతురు సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రామగిరి ఎస్.ఐ చంద్రకుమార్ తెలిపారు.

## ❖ నీటి కోసం మూగజీవాల విలవిల



నీటి తొట్టిలో నీళ్లు తాగుతున్న గొర్రెలు

ఎండలు ముదురుతుండడంతో చెరువులు, కుంటల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో నీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలో నిర్మించిన నీటి తొట్టిలో ఆదివారం మధ్యాహ్నం గొర్రెలు నీళ్లు తాగుతుండగా 'నమస్తే' క్లిక్‌మనిపించింది.

-వెల్గటూర్, ఏప్రిల్ 13

## అంబేద్కర్ జయంత్యుత్సవాలు నిర్వహించాలి

కథలాపూర్, ఏప్రిల్ 13: ఊరూరా ఈనెల 14న అంబేద్కర్ జయంత్యుత్సవాలు నిర్వహించాలని పూలే అంబేద్కర్ జ్ఞానవేదిక వ్యవస్థాపకుడు మారంపెల్లి రవీందర్ కోరారు. కథలాపూర్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ జయంత్యుత్సవాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కాశవత్తుల లక్ష్మీరాజం, నాయకులు బాలె నీలకఠం, రాజం, గణేశ్, రాజేశ్, అర్జున్, వినోద్, రాములు, వెంకటేశ్ పాల్గొన్నారు.

### 'విజయవంతం చేయాలి'

జగిత్యాల, ఏప్రిల్ 13: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



జగిత్యాల: వేదికపై గురువులతో శ్రీరాజరాజేశ్వర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు



రాయికల్: వేదికపై గురువులతో ఇటిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

జగిత్యాల, ఏప్రిల్ 13: జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ఉన్నత పాఠశాల (విద్యానగర్ బ్రాంచ్) 1996–97 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు సీతారాం, రామారావు, మహేశ్‌కుమార్, రంగారావు, సత్యప్రకాశ్, భాస్కర్, అరుణ, పూర్వ విద్యార్థులు రాజేందర్ రావు, శ్రీనివాసరావు, మాధవరావు, రాజమౌళి, గంగాధర్, రజిత, కవిత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, జవహర్ విద్యా మందిర్ పాఠశాల ప్రాంగణంలో 2014–15 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జగన్మోహన్ రావు, సంధ్యారాణి, ఉపాధ్యాయులు రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, హైమద్, వనమాల అనిల్ కుమార్, గోపాల్, శ్రీనివాస్, రమేశ్, విజయ్, శ్రీహరి, జీజో, యమున, పూర్వ విద్యార్థులు మణిరత్నం, ఫణీంద్ర, రాకేశ్, కృష్ణవేణి, దివ్య, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. అలాగే, చేతన హైస్కూల్‌లో 2003–04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్/ మారుతీనగర్/ రాయికల్, ఏప్రిల్ 13: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ జడ్పీ ఉన్నత పాఠశాల 2012–13 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు ఆనందం, రత్నాకర్, నరేందర్, సత్యనారాయణ, కొమురయ్య, ఓంకార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల 2010–11 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాల 2000–01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రాయికల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సతీశ్, మధుసూదన్, నరేశ్, అశోక్, ప్రదీప్, నర్సయ్య, మొయిజొద్దీన్, రమేశ్, తిరుపతి, అంజయ్య, మారుతి, శ్రీనివాస్, రమేశ్, ప్రవీణ్, రమేశ్, లావణ్య, సునీత, రజిత, వసంత, సుజాత, లక్ష్మి, గంగజమున, రాజేశ్వరి, సుమలత, గంగజల పాల్గొన్నారు.



మారుతీనగర్: వేదికపై మెట్‌పల్లి బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు



మెట్‌పల్లి రూరల్: వేదికపై గురువులతో జగ్గసాగర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

## స్నేహపూర్వక క్రికెట్ పోటీలు

రామగిరి, ఏప్రిల్ 13: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వైద్యులు, సింగరేణి అధికారుల మధ్య స్నేహ పూర్వక క్రికెట్ పోటీలు ఉల్లాసంగా... ఉత్సాహంగా సాగాయి. స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఆదివారం గోదావరిఖనికి చెందిన డాక్టర్లు, రామగుండం రీజీయన్‌కు చెందిన సింగరేణి అధికారుల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. సింగరేణి జట్టు 11 పరుగుల తేడాతో డాక్టర్స్ జట్టుపై విజయం సాధించింది. సింగరేణి బౌలర్లలో వంశీ, సురేశ్ చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రకాశ్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, సత్యం బాబు, శ్రీనివాసరెడ్డి, విజేందర్‌రెడ్డి, ఆసిఫ్, డీవైపీఎం వంశీ, డా.అజయ్, జేఎన్‌టీయూ కళాశాల పీడీ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విజయం సాధించిన సింగరేణి జట్టు

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13: గోదూరు గ్రామంలోని 8వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరీ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, మాజీ సర్పంచులు వేముల లింగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, కోటగిరి మురళి, వీడీసీ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, భూమన్న, నర్సయ్య పాల్గొన్నారు.

### దరఖాస్తు గడువు పొడిగించాలి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 13: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శని, ఆది, సోమవారం సెలవు ఉన్నందున, మరోసారి గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

జగిత్యాల, ఏప్రిల్ 13: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ (అంగన్‌వాడీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ జయలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న కేంద్ర కార్మిక సంఘాలు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సమ్మెలో జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీకాంత్, అంగన్‌వాడీల యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోతి, జిల్లా కార్యదర్శి స్వప్న, నాయకులు సౌజన్య, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన దరఖాస్తులు మాయం

• ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్

జగిత్యాల, ఏప్రిల్ 13: ప్రజా పాలనలో ప్రజల నుంచి వచ్చిన స్వీకరించిన దరఖాస్తులు కనిపించకుండా పోయాయని జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ (40వ వార్డు) ఆవారి శివకేసరి బాబు ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని తొమ్మిది వార్డుల్లో (14, 18, 22, 27, 32, 34, 40, 42, 44) ఫుడ్‌సెక్యూరిటీ కార్డులకు సంబంధించిన సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదిస్తే రెవెన్యూ వద్ద ఉందన్నారు. తీరా రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్తే అక్కడ కూడా సంబంధిత సమాచారం లేదంటున్నారన్నారు. వార్డుకు వంద చొప్పున దరఖాస్తుల వచ్చాయని, వీటి సమాచారం లేకపోవడంతో లబ్ధిదారులు నష్టపోతారన్నారు. చివరికి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లగా, విచారణ చేడుతానని చెప్పారన్నారు.

### అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా తిరుపతి



తిరుపతి

వెల్గటూర్, ఏప్రిల్ 13: మండలంలోని కిషన్‌రావుపేటలో అంబేద్కర్ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌరి తిరుపతి, ఉపాధ్యక్షులుగా మోకెనపల్లి సాగర్, బోగె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తరల్ల రాజు, కార్యదర్శిగా దమ్మ నల్లగొండయ్య, కోశాధికారిగా తాళ్లపల్లి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా ఇంజపూరి అనిల్, కార్యవర్గ సభ్యులుగా మేర్గు కొమురయ్య, తరల్ల తిరుపతి, మోకెనపల్లి బాబు, అల్లునూరి సతీశ్, కండ్లె రాజు, పులి ఎల్లయ్య, బోగే ప్రేమ్‌సాగర్, మేర్గు కుమార్, తాళ్లపల్లి సత్తయ్య, ఎట్టం తిరుపతి, తాళ్లపల్లి సత్యనారాయణ, అల్లునూరి మల్లేశ్, మోకెనపల్లి ప్రదీప్, కల్లు ప్రశాంత్, చెడ్యాల రాకేశ్, కల్లు ప్రవీణ్, ఇంజపూరి రాజు, గౌరి సాయికృష్ణ ఎన్నికయ్యారు.

### కోరుట్లలో వృద్ధులకు రక్త పరీక్షలు



వృద్ధురాలి నుంచి రక్తం సేకరిస్తున్న ల్యాబ్‌టెక్నీషియన్

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 13: పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్‌లో కోరుట్ల వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు ఉచితంగా రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు చెన్న విశ్వనాథం, అధ్యక్షుడు రాచకొండ పెద్ద దేవయ్య, ఉపాధ్యక్షుడు శికారి గంగాధర్, సభ్యులు ఎండీ మౌలానా, సత్తార్, చింత భూమేశ్వర్, లక్ష్మీనారాయణ, తిమ్మయ్య, ఎన్నం రాధ, సుతారి రాములు, లాబ్ టెక్నీషియన్ వనమాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


### చివరి గింజా వరకూ కొంటాం



మేడిపల్లి: వల్లంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి/కథలాపూర్, ఏప్రిల్ 13 : రైతులు పండించిన చివరి గింజా వరకూ కొనుగోలు చేస్తామని విప్, ధర్మపురి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మేడిపల్లి మండలం వల్లంపల్లి, భీమారం మండలం మన్నెగూడెం, ఈదులలింగంపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. మేడిపల్లి మండలం కట్లకుంట, వల్లంపల్లి, దమ్మన్నపేట, భీమారం మండలం మన్నెగూడెం, ఈదులలింగంపేట, దేశాయిపేట గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. అలాగే, కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కథలాపూర్‌లో నిర్వహిస్తున్న ప్రీమియం లీగ్–2025 క్రికెట్ పోటీల బహుమతుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్లు మాదం వినోద్‌కుమార్, పూండ్ర నారాయణరెడ్డి, ఎంపీడీవో నీరజ, నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, కాయితి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఆత్మీయ సత్కారం



బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న మిత్ర బృందం

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 13: పట్టణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కస్తూరి రమేశ్‌ను ఆదివారం చిన్ననాటి మిత్రులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల ప్రవీణ్, శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, నాగరాజు, విజయ్, ప్రదీప్, రతన్, రత్నాకర్, తలసీ కృష్ణ, సేనాపతిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

జగిత్యాల, ఏప్రిల్ 13: జగిత్యాలలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం ప్రభాత్ భారత్ ఇంటర్నేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, డిక్కీ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్యాం, చిత్తరి ప్రభాకర్, కోడిపల్లి సురేశ్, రవి, రాజన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ యువకుడి మృతి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 13: మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన గట్ల వంశీ(27) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు మెట్‌పల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వేంపేటకు చెందిన గట్ల వంశీ హైదరాబాద్‌లోని ఓ ఎలక్ట్రికల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కాగా, నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. నిజామాబాద్‌లోని దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వంశీ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

### పెన్షన్ సవరణ బిల్లు రద్దు చేయాలి



నినాదాలు చేస్తున్న పెన్షనర్లు

జగిత్యాల, ఏప్రిల్ 13: కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఎంప్లాయీస్ వాయిస్ పత్రిక అభిమానుల ఆధ్వర్యంలో 'పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణను రద్దు చేసుకోవాలి' అంశంపై జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ, పెన్షన్ సవరణ బిల్లు పాత పెన్షన్‌దారులకు గొడ్డలి పెట్టుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దార్ పీసీ హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, విశ్వనాథం, వెల్మల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, పూసాల అశోక్ రావు, దిండిగాల విఠల్, రాజేశ్వర్, పబ్బా శివానందం, కండ్లే గంగాధర్, ప్రభాకర్ రావు, జిల్లా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షం.. తడిసిన ధాన్యం

రాయికల్, ఏప్రిల్ 13: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.



రాయికల్‌లో తడిసిన ధాన్యం

### కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కోనరావుపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నవీన్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 13: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మెట్లచిట్టాపూర్ సహకార సంఘం చైర్మన్ కేసిరెడ్డి నవీన్‌రెడ్డి సూచించారు. మండలంలోని కోనరావుపేట, కొండ్రికర్ల, రంగారావుపేట గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసిరెడ్డి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దన్నారు. కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ప్రతిభావంతురాలికి అభినందన

సారంగాపూర్, ఏప్రిల్ 13: మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన గుగులోతు మానస హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టాతో పాటు గోల్డ్‌మెడల్ అందుకున్నారు. కాగా, గ్రాడ్యుయేషన్ డేకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై తన సోదరుడి కూతురు అయిన గుగులోతు మానసను అభినందించారు. అలాగే, మానసను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తేలు రాజు, నాయకులు అభినందించారు.

### బాడీ ఫ్రీజర్ అప్పగింత

మల్లాపూర్, ఏప్రిల్ 13: మండలంలోని వీవీరావుపేట గ్రామంలో గల్ఫ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్‌ను కొనుగోలు చేసి ఆదివారం గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఇక్కడ గల్ఫ్ కార్మికుల సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

### ముగిసిన హనుమాన్ జయంత్యుత్సవాలు

మల్యాల, ఏప్రిల్ 13: కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చిన్న జయంత్యుత్సవాలు ఆదివారం ముగిసాయి. భక్తులు, దీక్షాపరులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ కొండపైన భక్తుల రద్దీని గమనిస్తూ అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఉత్సవాల్లో సేవలందించిన ప్రతి ఒక్కరికీ ఉత్సవాల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఆలయ ఈవో శ్రీకాంతరావు, కరీంనగర్ దేవాదాయ, ధర్మాధాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ, ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.